క్లుప్తంగా

9న జాతీయ లోక్‌అదాలత్

ఆదోనిరూరల్: డిసెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్‌బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాలు, కుటుంబ తగాదాలు (విడాకుల కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం



సమస్యలను తెలుసుకుంటున్న వై.ప్రదీప్‌రెడ్డి

మంత్రాలయం: మండలంలోని సూగూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం రెండో రోజు వైఎస్సార్‌సీపీ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. వారు గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేసి పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యటన సమయంలో స్థానికులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కారించాలని అధికారులు కోరారు. ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు, ఈఓపీఆర్డీ ప్రభావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేదస్వరూప ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కోసిగి: మండలంలోని ఆర్లబండ గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో కర్నూలు అమిలియో హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గురువారం వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు పరుశురాం, ఆదెప్ప, హనుమప్ప సమక్షంలో ఆప్తమాలజిస్ట్ ఎస్.జి. సింహావీరన్న కంటి వైద్య పరీక్షలు చేశారు. దాదాపు 88 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. పలువురికి ఆపరేషన్ అవసరమని, వారిని ప్రత్యేక బస్సులో తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తామని వారు చెప్పారు.

జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి



రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులు

ఆదోని సెంట్రల్: అంతర్ జిల్లా సీనియర్ బాస్కెట్ బాల్ పోటీల్లో గెలుపొంది జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మహాదేవప్ప, సహాయ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి కంబిరెడ్డి, జాయింట్ కార్యదర్శి షాషావలి కోరారు. గురువారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు 17 నుంచి 19వ తేదీ వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు పాల్గొంటుందని చెప్పారు. అనంతరం మెహబూబియా ప్యాలెస్ యజమాని మహమ్మద్ అలీ క్రీడాకారులకు దుస్తులు లందజేశారు. కార్యక్రమంలో టీం మేనేజర్ హసన్, కోచ్ శేషావలి వ్యాయమ ఉపాధ్యాయుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

ఆదోని సెంట్రల్: పురపాలక ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకుడు జ్ఞాన మద్దయ్య కోరారు. గురువారం పాఠశాల విరామ సమయంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ బదిలీలు చేపట్టి ఐదు సంవత్సరాలైయిందన్నారు. పర్యవేక్షణ, పరిపాలన నిమిత్తం విద్యా శాఖ కిందికి వచ్చిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థలోని మాదిరిగా పురపాలక ఉపాధ్యాయులకు తగిన ప్రాతినిథ్యం ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, నాయకులు ఆనంద్, నూర్ బాషా, సర్తాజ్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు



విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆదోనిఅర్బన్: ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయికృష్ణ కంటి ఆస్పత్రి, కేహెచ్‌జీఎస్ దంత వైద్యశాల సంయుక్తంగా గురువారం మండలంలోని ఆరేకల్‌లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 400 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, కంటి వైద్యులు కృష్ణమూర్తి, ఉషారావు, దంత వైద్యులు అల్తాఫ్‌హుసేన్, అయేషా మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, పట్టణాధ్యక్షుడు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్ వనపరాజు పాల్గొన్నారు.



కల్లుదేవకుంటలో జెండావిష్కరణ చేస్తున్న విశ్వనాథ్‌రెడ్డి



కుంటనహాల్‌లో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న మధుసూదనశర్మ

సంక్షేమ పాలనకు పట్టంకడదాం

కోసిగి: రాష్ట్ర అభివృద్ధి, పేద బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే పట్టాం కట్టాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సచివాలయం-5 కార్యాలయంలో పరిధిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ అధ్యక్షతన, జేసీఎస్ మండల కన్వీనర్ పి.మురళీ మోహన్ రెడ్డితో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఆవిస్కరించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిస్కరించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్‌లతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జగనన్న పాలనలోని తేడాలను వివరించాలని సూచించారు. ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ అయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిస్కరిస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం: వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే గెలుపునకు పునాదులవుతాయని వైఎస్సార్‌సీపీ నాయకుడు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కల్లుదేవకుంట గ్రామ సచివాలయం వద్ద సొసైటీ చైర్మెన్ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ స్కీం పథకాల బోర్డును ఆవిష్కరించారు.

కౌతాళం: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని కుంటనహాల్ సర్పంచ్ పార్వతమ్మ, గ్రామ ఇన్‌చార్జ్ శివరాం అన్నారు. గురువారం ఎంపీడీఓ సుబ్బారాజు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాల్గురన్నర సంవత్సరాల్లో అర్హులందరికీ పథకాలు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి ప్రజలకు వివరించి జగనన్న అవసరాన్ని తెలియజేయాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును గ్రామ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఎంపీటీసీ నాగమ్మ, పంచాయతీ కార్యదర్శి నగేష్, సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ఆదోనిటౌన్: రేషన్‌కార్డులు, పింఛన్లు, అభివృద్ధి, మహిళలు అభ్యున్నతి చెందాలంటే రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరమని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మధుసూదన్‌శర్మ, పట్టణాధ్యక్షుడు దేవా పేర్కొన్నారు. టీడీపీ హయాంలో పథకాలు పొందడానికి ఎన్ని అవస్థలు పడ్డారో చూశారని, ప్రస్తుతం ఇంటికే వచ్చి అందజేస్తున్న తీరును గమనించాలని, పింఛన్ సొమ్ము కోసం రోజుల తరబడి తిప్పించుకునే వారని, నేడు తెల్లవారక ముందే చేతికి అందజేస్తూ అవస్థలు తప్పించిన జగనన్న పాలనలోని తేడాలను తెలుసుకొని, మళ్లీ అవస్థలు పడకుండా ఉండాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించుందామని పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 15వ వార్డు కొడలప్పేట వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం దేవా ఆధ్వర్యంలో నిర్వహించగా, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వైస్ చైర్మన్ నరసింహులు, ముస్లీం, మైనార్టీ నాయకులు చాంద్‌బై, జునాయిడ్, షాదిక్, ముస్తాక్, బండేనవాజ్, కౌన్సిలర్ హసీనాభాను, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'



వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ

కౌతాళం: జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్ర మం ద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటి కీ పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారాజు అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని గురువారం మండలంలోని కామవరం గ్రామంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ అర్జీలు స్వీకరించి సమస్యలకు ఇక్కడే పరిష్కారం చూపుతామని చెప్పారు.ప్రతి సోమవారం మండల, జిల్లా స్థాయిలో స్పందన నిర్వహిస్తున్నా.. గ్రామాల్లోని సమస్యలను అక్కడే పరిష్కరించాలని ప్రభుత్వం ప్రతి గు రువారంగ్రామాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించే లా చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.హౌసింగ్ డీఈ లాలీకృష్ణ య్య, వ్యవసాయాధికారి శేషాద్రి, ఎంఈఓ శోభరాణి, పశువైద్యధికారి జగదీష్,కార్యదర్శి శివప్ప పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు



ప్రత్యేక అలంకరణలో ఖాదర్‌లింగస్వామి సమాధి

కౌతాళం: స్థానిక జగద్గురు ఖాదర్‌లింగ స్వామి దర్గాలో గురువారం భక్తులు ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధికంగా తరలివచ్చిన భక్తులో దర్గా పరిసరాలు కిటకిటలాడాయి. పలువురు భక్తులు పిండి వంటలు వండి స్వామికి నైవేద్యం సమర్పించారు.

రాష్ట్రంలో ఆదర్శ పాలన



సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

కోసిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆదర్శపాలన సాగుతోందని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ ఆయా వర్గాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సచివాలయం-5 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసి నిరూపించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం వర్తించేలా చర్యలు చేపట్టారని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయం-5 కార్యాలయంలో ఉద్యోగులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించి బాధ్యతాయుతంగా నడుచుకుంటూ ప్రజలకు సేవలందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, సర్పంచ్ అయ్యమ్మ, మహంతేష్ స్వామి, ,కోసిగయ్య, నాడుగేని నాగరాజు, బుల్లి నరసింహులు, బండ్ల గోవిందు, ఉస్మాన్, షౌకత్ అలీ, ఎస్‌ఐ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థిని ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

పెద్దకడుబూరు: గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా స్థానిక కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేక అధికారి రుక్సానా పర్వీన్ ఆధ్వర్యంలో లైబ్రేరియన్ ఆశాజ్యోతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ మూలకారకులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు చిత్రలేఖనం, సింగింగ్ వంటి పోటీలు నిర్వహించారు.

ఆదోనిఅర్బన్: స్థానిక గ్రంథాలయంలో గురువారం ఉద్యమంలో పాల్గొన్న గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ హెచ్ఎం హలీంసిద్దికీ మాట్లాడుతూ గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య ఉద్యమకారుడిగా, ఆయుర్వేదం ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు అని చెప్పారు. పత్రికా సంపాదకుడిగా, గ్రంథలయ సర్వస్వం అనే పత్రిక నిర్వహించాడని, గ్రంథాలయాల ఏర్పాటుకు అహర్నిశలు శ్రమించాడని కొనియాడారు. రిటైర్డ్ హెచ్ఎంలు మోహన్‌దాసు, దేవప్రసాద్, గ్రంథాలయ అధికారిణి సుజాత పాల్గొన్నారు.

శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఆర్‌సీసీ నాయకులు

ఆదోనిరూరల్: శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని రాయలసీమ ప్రజాసంఘాల సమన్వయ వేదిక నాయకులు (ఆర్‌సీసీ) డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేసిన అనంతరం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దేవిశెట్టి, ఏఐకేఎస్ లక్ష్మిరెడ్డి, హెచ్ఆర్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, ఇస్మాయిల్, సీపీఐ నాయకులు మల్లికార్జున, మణెమ్మ, యంకప్ప, సుజ్ఞానమ్మ తదితరులు మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక మేరకు రాష్ట్రానికి రావాల్సిన వాటిని కేంద్రం వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన చీకటి ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు.

భవనాల ఏర్పాటుకు సహకరించండి

ఆదోనిఅర్బన్: అన్ని జిల్లా కేంద్రాల్లో బ్రాహ్మణ భవనాల ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెల్లాల మధుసూదన శర్మ కోరారు. ఈమేరకు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు, రాష్ట్ర దేవదాయ ధర్మాదాయశాఖ ప్రభుత్వ సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం విజయవాడలోని శ్రీకాంత్ కార్యాలయంలో వారితో సమావేశమై రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలను ప్రస్తావించారు. జిల్లా కేంద్రాల్లో బ్రాహ్మణులు శుభకార్యాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చిన్నచిన్న పట్టణాల్లో బ్రాహ్మణులు అపరకర్మలు చేసుకోవడానికి సరైన వసతులు లేకపోవడంతో వేరే క్షేత్రాలకు వెళ్లి చేసుకుంటున్నారని చెప్పారు. ఆదోని పట్టణంలో దాదాపు 2 వేల బ్రాహ్మణ కుటుంబాలు ఉన్నాయని అపరకర్మలు చేసుకోవడానికి చిన్న స్థలం, నీటి వసతి లేదని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బ్రాహ్మణ మహిళా విభాగం అధ్యక్షురాలు నిట్టల శైలజ, రాష్ట్ర బ్రాహ్మణ యువజన విభాగం అధ్యక్షుడు సీతారామ్, సత్యనారాయణశర్మ పాల్గొన్నారు.



పేరి కామేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న మధుసూదన్‌శర్మ

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం




కమిషనర్ రఘునాథ్‌రెడ్డికి సమస్యను విన్నవిస్తునన రైతు అయ్యన్న

ఆదోనిటౌన్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ప్రతి గురువారం నిర్ణయించిన వార్డు, సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గురువారం పట్టణంలోని 23వ వార్డు శంకర్‌నగర్ వార్డు సచివాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు అధికారులకు వినతి పత్రాలు అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిర్ణీత గడువులోనే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు. దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ పొందుపరచాలని, సమస్యను పరిష్కరించిన రశీదు అందజేస్తామని తెలిపారు. ఎంఈ రాధాకృష్ణ, కౌన్సిలర్ వీరభద్రారెడ్డి, రంగారెడ్డి, టీపీఓ శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ పాల్గొన్నారు.

నెలాఖరులోపు కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

ఆదోనిటౌన్: పట్టణంలోని పాత బస్టాండు సర్కిల్‌లో నెలాఖరు లోపు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి కమిషనర్ చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంప్లెక్స్‌లో షాపులను దక్కించుకునేందుకు 43 మంది వ్యాపారులు డిపాజిట్ల రూపంలో రూ.3.50 కోట్లు చెల్లించారని, ఎనిమిది నెలల క్రితమే టెండర్లు పూర్తయ్యాయని, నెలాఖరిలోపు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేస్తారని చెప్పారు. అత్యాధునిక వసతులతో కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని, సెల్లార్ పార్కింగ్ ఉంటుందన్నారు. డిపాజిట్లు చెల్లించిన వ్యాపారులు రాత్రి కమిషనర్‌ను కలిసి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

టీబీ డ్యాంకు తగ్గుతున్న ఇన్‌ఫ్లో



తుంగభద్ర రిజర్వాయర్

హొళగుంద: కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర జలాశయంలో ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టింది. గురువారం ఇన్‌ఫ్లో 1,829 క్యూసెక్కులతో 23.5 టీఎంసీల (పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ఈ నెల 8వ తేదీ వరకు ఇన్‌ఫ్లో జీరో ఉండగా డ్యాం ఎగువ భాగంలోని ఆగుంబే, శృంగేరి, తీర్థనహళ్లీ, చిక్కమంగళూరు, కొడుగు, వరనాడు, శివమొగ్గ తదితర ప్రాంతాల్లో వర్షాలు కురువడంతో 9వ తేదీ నుంచి ఇన్‌ఫ్లో మొదలైంది. గరిష్టంగా 7,720 క్యూసెక్కుల వరకు పెరిగి వర్షాలు తగ్గడంతో గురువారం నాటికి 1,829 క్యూసెక్కులకు తగ్గింది. 8,450 క్యూసెక్కుల నీటిని వివిధ కాలువలకు (ఔట్ ఫ్లో) వదులుతున్నారు. డ్యాంలో నిటిమట్టం 1601 అడుగులకు తగ్గింది. ఇక జిల్లాలో ఎల్లెల్సీ ఆంధ్రా కాలువ ప్రారంభం 250 కి.మీ వద్ద 699 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మద్దికెర: కంది, పప్పుశనగ పంటలు కాపాడుకునేందుకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏఓ రవి సూచించారు. గురువారం మద్దికెర, ఎం.అగ్రహారం పరిసరాలలో కంది, పప్పుశనగ పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ కందిలో శనగపచ్చ పురుగు, కాయ ఈగ, మారుగ మచ్చల పురుగు నివారణకు ప్రొఫెనోపాస్‌తో పాటు సైపర్ మెత్రిన్ లీటర్ నీటిలో 2 మి.లీ లేదా యమామెక్టిన్ బెంజాయేట్, నవల్యూరాన్ లీటర్ నీటిలో 1 మి.లీ ప్లితోరా కలిపి పిచికారీ చేయాలన్నారు. లేదా ప్రొపెనోపాస్, సైపర్మేత్రిన్ 2 మి.లీ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ మందులతో పాటు వేపనూనె 5 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే పురుగులను నివారించవచ్చన్నారు. వీఏఏలు జాకీర్, ఆనంద్ ఉన్నారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటుపై హర్షం



తాత్కాలికంగా వేసిన రోడ్డును పరిశీలిస్తున్న యార్డు చైర్మన్, అధికారులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని బసాపురం రోడ్డు మార్కెట్‌యార్డు గేటు సమీపంలో గుంతలమయమైన రోడ్డును ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చొరవ చూపి తాత్కాలిక రోడ్డు వేయించినందుకు రైతులు, వాహనదారులు, కమీషన్ ఏజెంట్లు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్ మాట్లాడుతూ రోడ్డు గుంతలమయం కావడంతో రైతులు దిగుబడులు తెచ్చేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు తెలియజేయడంతో ఆయన పంచాయతీలో ఉన్న రోడ్డును మార్కెట్‌యార్డు సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి యార్డు నిధులతో తాత్కాలిక రోడ్డు వేయించారని చెప్పారు. గురువారం రోడ్డు పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

తుగ్గలి: జగనన్న కాలనీల్లో ఇళ్ల మంజూరైన లబ్ధిదారులంతా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ విజయకుమార్ సూచించారు. గురువారం రాతన జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఏయే పథకాల కింద ఇళ్లు మంజూరయ్యాయో వాటికి సంబంధించి నేమ్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు తవ్వుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో స్థలం మంజూరైన వారు ఇళ్లు నిర్మించుకోకపోతే అలాంటి వారి పట్టాలు రద్దు చేస్తామని చెప్పారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేష్, సచివాలయ కన్వీనర్ సురేష్ వెంట ఉన్నారు.

పనుల గుర్తింపు పక్కాగా ఉండాలి



సీఎల్ఆర్సీలో మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

ఎమ్మిగనూరురూరల్: ఉపాధి పనుల గుర్తింపు, పనుల కొలతలపై పక్కా ప్రణాళిక ఉండాలని జిల్లా డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని బనవాసి ఫారంలోని జీవనోపాధుల శిక్షణ కేంద్రంలో ఉపాధి హామీ పనులపై గ్రామ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులను గుర్తించినప్పుడు వాటి కొలతలు ఎలా ఇవ్వాలి, ఏ పనికి ఎంత ఇవ్వాలనేది పక్కాగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం ఇస్తున్న కొలతల కంటే ఇక నుంచి పక్కాగా ఉండాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో కూలీలకు పనులపై అవగాహన కల్పించి, వారికి మంచి కూలీ అందేలా చూడాలన్నారు. ఏపీడీ కృష్ణ మోహన్, కోర్సు డైరెక్టర్ సుజాత, క్లస్టర్ ఏపీడీ అల్లీ పీరా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్టాండు అభివృద్ధికి భూమిపూజ

ఆలూరు: స్థానిక బస్టాండులో రూ.33.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. జిల్లా రీజనల్ మేనేజర్ రమణ, ఆదోని డిపో మేనేజర్ రఫీ, ఎంపీపీ రంగమ్మ, కన్వీనర్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆస్పరి: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూళ్లలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ విశ్వనాథరెడ్డి తెలిపారు. స్కూల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'ప్రజాస్వామ్యంలో ఓటు విలువ' అలాగే 6, 7వ తగరతి విద్యార్థులకు 'సమాజంలో గ్రంథాలయాల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన, చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి ముగింపు రోజు బహుమతు లు అందించనున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో లోపాలు ఉండరాదు



మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

ఎమ్మిగనూరురూరల్: వచ్చే ఎన్నికల నోటిఫికేషన్ నాటికి పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తహసీల్దార్ ఆంజనేయులు ఆదేశించారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల ఎలక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏమైనా సమస్యలున్నాయా? ప్రజలకు ఏమైనా ఇబ్బందులున్నాయా అనే అంశాలను ముందుగా గుర్తించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలున్నట్లు గుర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పైఅధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తహసీల్దార్లు వేణుగోపాల్, నిత్యానంద్, ఎన్నికల డీటీ గురురాజారావు, ఎలక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.